ప్రజాశక్తి
ఆదివారం 18 ఆగస్టు 2024
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ ..

వెల్లువెత్తిన నిరసనలు

వైద్య సేవలు బంద్

కొల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శనివారం నిరసనలు హోరెత్తాయి. వైద్య సేవలు స్తంభించాయి. మండల కేంద్రాల్లో వైద్య సిబ్బంది, ఆశాలు, ప్రజా సంఘాల నాయకులు భారీ నిరసన ర్యాలీలు చేపట్టారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జూడాల ఆందోళనకు హోం మంత్రి అనిత మద్దతు తెలిపారు.

(వార్తలు 5లో..)

విశాఖలో జూనియర్ డాక్టర్ల ఆందోళనకు మద్దతు తెలుపున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

అనకాపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.సిసోడియా

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిసోడియా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల వర్గీకరణతో కూడిన ప్రత్యేక మ్యాప్ తయారు చేయాలని జిల్లా రెవెన్యూ, జివిఎంసి అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.సిసోడియా ఆదేశించారు. లేఅవుట్ల అప్రూవల్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సరస్సులు, కాలువలు ఉండే ప్రాంతాల్లో ఒకటికి రెండు సార్లు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం ఆయన తహశీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, జివిఎంసి, విఎంఆర్‌డిఎ, రెవెన్యూ విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భూముల రిజిస్ట్రేషన్, 22ఎ, డి.నోటిఫైడ్, భూసేకరణ, సమీకరణ, ఫ్రీహోల్డ్, డిజిటలైజేషన్, జాయింట్ ఎల్‌పిఎంల రూపకల్పన, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనప్పుడు స్థానికంగా అనుసరిస్తున్న విధానాల గురించి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. 22ఎ పరిధి నుంచి తొలగించినవి, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల వివరాలపై ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై స్థానిక అధికారులు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డుల డిజిటైలేజేషన్ ద్వారా ప్రభుత్వ భూములను కాపాడుకునే అవకాశం ఉందని, ఆ దిశగా అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉండే భూములను వర్గీకరిస్తూ రెవెన్యూ, జివిఎంసి రెవెన్యూ విభాగం కలిసి మ్యాప్ రూపొందించాలని, ఒక్కో రకం భూమికి ఒక్కో రకం రంగు చూపిస్తూ మ్యాప్ ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. వాటిని జిపిఎస్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. సమగ్ర వివరాలతో కూడిన రికార్డులను తయారు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. రికార్డుల తయారీలో రెవెన్యూ, అర్బన్ ల్యాండ్ విభాగం, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయం మిగతా 2లో..

మైనింగ్ పేరిట కొండను ధ్వంసం చేయొద్దు

వార్త మెయిన్‌లో...

విద్యా విధానంలో మార్పులు అవసరం

వార్త మెయిన్‌లో..

ఆదర్శ కమ్యూనిస్ట్ కుంచం రమణమ్మ

వార్త 2లో..

ఐదేళ్లయితే స్థాన చలనం

బదిలీ మార్గదర్శకాలు జారీ

విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలపై ఉమ్మడి విశాఖ ఉద్యోగుల్లో అసంతృప్తి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

15 ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు స్థానచలనం కలగనుంది. ఉపాధ్యాయ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మినహా ఒకచోట ఐదేళ్లపాటు పనిచేసిన ఉద్యోగులకు ప్రభుత్వం బదిలీ తప్పనిసరిచేసింది. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి శనివారం ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. బదిలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన జరగనున్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 18 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులు, వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులు దాదాపు 13వేల మంది వున్నారు. మిగిలిన శాఖల్లో ఐదువేల మంది పనిచేస్తున్నారు. వీరిలో ఐదేళ్లు పూర్తిచేసిన వారికి బదిలీ జరగనుంది. ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి కొంతమంది ఉద్యోగులు రానున్నారు. మైదానం నుంచి ఏజెన్సీకి కొందరు వెళ్లనున్నారు. ఈ ఏడాది జులై 31 నాటికి ఐదేళ్లు ఒకే చోట పనిచేసిన ఉద్యోగులు కచ్చితంగా బదిలీకానున్నారు. విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు చేయడంతో ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బదిలీ ప్రక్రియ కోసం ఆగస్టు 19 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలపై వున్న నిషేధాన్ని ఎత్తివేసింది. ఈలోపు బదిలీలు పూర్తిచేసి మళ్లీ సెప్టెంబరు ఒకటి నుంచి నిషేధం విధించింది. ఐదేళ్ల పాటు ఒక చోట పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీ తప్పనిసరిచేసి, మూడేళ్లు అయిన వారికి బదిలీకి దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించింది. ఏజెన్సీలో రెండేళ్లు పనిచేసిన ఉద్యోగులు బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చు. రెవెన్యూ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, పురపాలక, గ్రామవార్డు సచివాలయాలు, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ ఉద్యోగులు, దేవాదాయ, రవాణా, అటవీ, పరిశ్రమలు, విద్యుత్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు,

ఉత్పత్తి సామర్థ్యంపై ఉక్కుపాదం..!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర పెద్దలు చెప్పిన మాటలకూ, ఆచరణకూ పొంతన లేకుండా పోతోంది. ఉత్పత్తి సామర్థ్యం పెంచుతామని పైకి చెబుతూనే కేంద్రం ఉత్పత్తిని దెబ్బతీస్తూ ఉక్కుపాదం మోపుతూనే వుంది. ఉక్కును కంటికి రెప్పలా పరిరక్షించుకోడానికి కార్మిక వర్గం అనుక్షణం 1284 రోజులుగా పోరాడుతూనే వుంది. ప్రస్తుతం ప్లాంట్‌లో ఉక్కు ఉత్పత్తికి రా మెటీరియల్ కొరత తీవ్రంగా వెంటాడుతోంది. ఐరన్ ఓర్, ఇనుప ఖనిజాన్ని అందుబాటులో లేకుండా యాజమాన్యం చేసింది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు రెండూ ద్వంద్వ వైఖరినే ప్రదర్శిస్తున్నాయి.. ముఖ్యంగా బిజెపి సర్కారు 2021లో ఉక్కుపై ప్రైవేటీకరణ విధానం ప్రకటించిన నుంచీ కక్షపూరితంగానే ప్లాంట్ విషయంలో పావులు కదుపుతోంది. 2017 జనవరి నుంచి కార్మికులకు వేతన ఒప్పందం అమలు చేయకుండా తీవ్ర తాత్సారం చేస్తోంది.

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి స్వయంగా స్టీల్‌ప్లాంట్‌లోకి నెలన్నర క్రితం కాలు పెట్టి ఇక్కడి కార్మికుల ఆవేదనలు విన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే లేదని కొట్టిపారేశారు. ఆయన వెళ్లాక పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చింది.

ప్లాంట్‌లో ఒక్కొక్క విభాగాన్నీ పని చెయ్యనివ్వకుండా పూటకో కుట్ర చేస్తున్నారు. సొంత గనులు ఇవ్వకుండా, బ్యాంకులో అప్పు కూడా దొరక్కుండా బిజెపి చేస్తోంది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్రంతో చర్చించి నిర్ణయం వెనక్కి తీసుకునేలాగ ప్రయత్నం చేస్తామని చంద్రబాబు ఎన్నికలకు ముందు భరోసా ఇచ్చారు. గెలిచిన తరువాత ఆయన ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలూ చేయడం లేదు. ఢిల్లీకి కనీసం అఖిల పక్షాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేపట్టకపోవడం తెలిసిందే. సెయిల్‌లో ప్లాంట్‌ను విలీనం చేయాలన్న కార్మిక డిమాండ్‌ను సైతం కూటమి నేతలు పరిగణలోకి తీసుకోవడం లేదంటే ఆశ్చర్యం కలుగక మానదు. 30 ఏళ్లుగా సొంత గనులు లేకపోయినా ఉత్పత్తి సామర్థ్యం తగ్గకుండా కార్మికులు, అధికారులు, నిర్వాసితులు, కాంట్రాక్టు సిబ్బంది కృషి చేస్తూ వచ్చారు. మరోపక్క ఉక్కులో ఉద్యోగులు భారీగా రిటైర్ అవుతున్నా గడిచిన ఐదేళ్లలో వాళ్ల స్థానంలో ఒక్క ఉద్యోగాన్నీ యాజమాన్యం తీయలేదు. ఐదేళ్లలో సుమారు ఐదు వేలమంది ఉద్యోగులు, అధికారులు రిటైర్ అయ్యారు. 2025కి ఇప్పుడున్న అధికారులు, కార్మికులు సగానికిపైగా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

వహించాలని, అందరి వద్దా ఒకేలాంటి రికార్డు ఉండేలా తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి 3డి మ్యాపింగ్ రూపొందించాలని, వీలుంటే ఎఐ టెక్నాలజీ సహాయాన్ని తీసుకోవాలని చెప్పారు. రికార్డులు ఓవర్ ల్యాపింగ్ కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆధునిక యుగంలో ఉన్నాం కాబట్టి.. ఆ దిశగానే ఆలోచిస్తూ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అధికారులకు హితవు పలికారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు కనీస వసతులు కల్పించాలి

రిజిస్ట్రేషన్, ఇతర అవసరాల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అక్కడ కనీస వసతులు కల్పించాలని సిసోడియా సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలు సరికాదని, వారిని బయటే నిల్చోబెట్టి పనులు చేయడం సరికాదని పేర్కొన్నారు. వారిని కూర్చోబెట్టి పని చేయాలని, వారిని మర్యాద పూర్వకంగా చూడాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు.

రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి : కలెక్టర్

సమావేశంలో భాగంగా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. 22ఎలో చేస్తున్న ప్రక్రియలకు సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, అర్బన్ ల్యాండ్ విభాగం రూపొందిస్తున్న రికార్డుల వివరాల్లో తారతమ్యం లేకుండా చూసుకోవాలన్నారు. అర్బన్ సర్వే విభాగంతో మిగిలిన విభాగాలు సమన్వయం వహించాలని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ భూముల తాజా పరిస్థితిని తెలుపుతూ నివేదికలు ఇవ్వాలని సూచించారు. ప్లాన్ అప్రూవల్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్లాన్ అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేదని తేల్చి చెప్పారు. దేవాదాయ భూముల సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, విశాఖపట్నం, భీమిలి ఆర్డిఒలు హుస్సేన్ సాహెబ్, సీతారాంమూర్తి, జిల్లా రిజిస్ట్రార్ సృజన, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

ఉత్పత్తి సామర్థ్యంపై ఉక్కుపాదం..!

రిటైర్ అవుతారు. కావాలనే కేంద్రం రిక్రూట్మెంట్ చేయడం లేదు.

తాజా ఆంక్షలతో ప్లాంట్ సామర్థ్యం పాతాళానికి..

తాజాగా ఉక్కు యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను 30 శాతం మేర తగ్గించాలని కేంద్రం డైరక్షన్లో ఆలోచిస్తోంది. అధికారులకు పిఆర్సి నిలిపి వేయాలని నిర్ణయించడం అత్యంత పాశవికమైన చర్యగా పలువురు అభివర్ణిస్తున్నారు. కార్మికులకు ఎక్స్గ్రేషియా ఆపేసే నిర్ణయం యాజమాన్యం చేసింది.

22న కార్మిక ఆందోళన

తాజాగా ప్లాంట్లో బొగ్గు నిల్వల కొరత వుంది. పరిశ్రమ నడవడానికి ఆస్కారం లేకుండా పోయింది. గంగవరం పోర్ట్లో ఇంకా వేల టన్నుల నిల్వలు స్టీల్ ప్లాంట్కి రాకుండా అక్కడే గుట్టలు గుట్టలుగా పడి ఉండిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనికోసం కృషి చేయడం లేదు. ఓ వైపు ముడి సరుకు అందించకుండా కేంద్రం ఎండగడుతూ.. మరో పక్క పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామంటూ చెప్పడం దారుణం. ఆ మాటలను జనం నమ్మడం లేదు. ఏదైనా ఆచరణలోకి వచ్చే ప్లాంట్ అభివృద్ధి పని ప్రారంభించకపోతే కార్మికుల నిరసనాగ్రహానికి కేంద్రం గురికాక తప్పదు. అందులో భాగంగా ఈ నెల 22న ఉక్కు సిఎమ్డి కార్యాలయం వద్ద ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన, ముట్టడికి కార్మిక వర్గం సిద్ధమవుతోంది. ప్లాంట్ను సరైన దిశలో నడిపించే విధానంతో యాజమాన్యం లేకపోతే కార్మికులు, ప్రజలు పోరాటాన్ని ఉధృతం చేసే అవకాశముంది.

ఐదేళ్లయితే స్థాన చలనం

వాణిజ్య పన్నులశాఖ, ఎక్సైజ్ శాఖల ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులకు సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు బదిలీకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చిన్నతనం నుంచే విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ, సృజనాత్మకత పెంపొందించేలా తల్లితండ్రులు ప్రోత్సహించాలని ప్రముఖ ఈవెంట్ మేనేజర్ వీరూ మామ కోరారు. వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ అండ్ వైజాగ్ మెగా డ్యాన్స్ కాంటెస్ట్ ప్రిలిమ్స్ పోటీల్లో భాగంగా ఎంపిక పోటీలను ఎంవిపి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు భావ వ్యక్తీకరణ, సజనాత్మకతకు తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని కోరారు. తద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం, సంపూర్ణ మానసిక వికాసం కలుగుతాయన్నారు. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అండ్ రెసొ వైజాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సహకారంతో మెగా డ్యాన్స్ ఈవెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రియేటివ్ డ్రెస్, టాప్ స్పీకర్, రైమ్స్ పోటీలు, సింగింగ్ సూపర్ కిడ్, వెస్టర్న్ డ్యాన్స్, డ్రాయింగ్ కాంటెస్ట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు లక్ష రూపాయలు నగదు బహుమతి, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని వీరు మామ తెలిపారు.

ఎఐటియుసి జాతీయ సమావేశాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎపి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కెజిహెచ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎఐటియుసి జాతీయ సమితి సమావేశాల పోస్టర్ను శనివారం కెజిహెచ్ అవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు, నాయకులు జెడి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ పెస్ట్ కార్మికులకు నెలకు రూ.26 వేల జీతం ఇవ్వాలని కోరారు.

రమణమ్మ వర్థంతి సభలో మాట్లాడుతున్న డాక్టర్ బి.గంగారావు

ఆదర్శ కమ్యూనిస్ట్ కుంచం రమణమ్మ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రజా సమస్యలపై నిబద్ధతగా, నిజాయితీగా పనిచేసి ఆదర్శ కమ్యూనిస్టుగా కుంచం రమణమ్మ పేరొందారని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కొనియాడారు. రమణమ్మ 4వ వర్ధంతి సభ మద్దిలపాలెం కళాభారతి వద్దగల సిపిఎం కార్యాలయంలో పి,వెంకటరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బేగం, పీతల అప్పారావు, అనపర్తి అప్పారావు, గంగారావు, కుమారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ రమణమ్మ సిపిఎం సాధారణ సభ్యురాలుగా ఉంటూ శివాజీపాలెంలోనే కాకుండా మద్దిలపాలెం జోన్లో ప్రజా సమస్యలపై పోరాటాలలో ముందుండే వారని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ఆమె అకాలమరణం చెందారన్నారు.

రమణమ్మ భర్త ఆంధ్రా యూనివర్సిటీ హాస్టల్ కార్మికునిగా పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించినా వారి ముగ్గురు పిల్లలకు కులాంతర వివాహాలు, పార్టీ పద్ధతుల్లో దండల పెళ్లిళ్లు చేశారన్నారు. కొడుకు, కోడలు, కుమార్తెలు, అల్లుళ్లు సైతం పార్టీతో ఉంటూ ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. కమ్యూనిస్ట్ నాయకులుగా సుబ్బారావు, రమణమ్మ లేకపోయినా విలువలు పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేశారన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించడమే రమణమ్మకు ఇచ్చే నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడియం కుమారి, అప్పారావు, సింహాచలం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE I2th ADDL. DISTRICT JUDGE
AT: VISAKHAPATNAM
I.A. 206/2024 in O.S. 397/2018

Between:
Smt. Polamarasetti Mahalakshmi ...Plaintiff
And:
1. Smt Karri Appalanarasamma
2. Polamarasetti Pavani
3. Polamaraseeti Girija ...Defendants

NOTICE

1. Smt Karri Appalanarasamma,
W/o. (Late) Apparao, aged 62 years, R/o. D.No. 1-15, Sali Veedhi, Old Pendurthi, Visakhapatnam.
2. Polamarasetti Pavani
D/o. (Late) Apparao, aged 31 years, R/o. D.No. 1-15, Sali Veedhi, Old Pendurthi, Visakhapatnam.
3. Polamarasetti Girija
D/o. (Late) Apparao, aged 31 years, R/o. D.No. 1-15, Sali Veedhi, Old Pendurthi, Visakhapatnam.

పై వాది, పైన పేర్కొనబడిన దావాను ప్రతివాదులైన మీపై కోర్టులో దాఖలు చేసియున్నారు. తమరు హాజరు నిమిత్తం కోర్టు వారు పై కేసును **తేది 02-09-2024న** వాయిదా వేయడం జరిగింది. కావున మీరు స్వయంగా గాని లేక సరైన బొగట్టా ఇవ్వబడిన అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టులో **తేదీ 02-09-2024న ఉదయం 10:30 గంటలకు** హాజరై మీ వాదన పెట్టుకొనవలెను, లేనిచో సదరు కోర్టు వారు మీకు పరోక్షముగా కేసును తీర్మానించెదరు అని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను.

VAGUAPALLI CHINNA RAO
Advocate and Notary
Standing Council, GVMC,
Zone-8, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE I2th ADDL. DISTRICT JUDGE
AT: VISAKHAPATNAM
I.A. 205/2024 in O.S. 397/2018

Between:
Smt. Polamarasetti Mahalakshmi ...Plaintiff
And:
1. Smt Karri Appalanarasamma
2. Polamarasetti Pavani
3. Polamaraseeti Girija ...Defendants

NOTICE

1. Smt Karri Appalanarasamma,
W/o. (Late) Apparao, aged 62 years, R/o. D.No. 1-15, Sali Veedhi, Old Pendurthi, Visakhapatnam.
2. Polamarasetti Pavani
D/o. (Late) Apparao, aged 31 years, R/o. D.No. 1-15, Sali Veedhi, Old Pendurthi, Visakhapatnam.
3. Polamarasetti Girija
D/o. (Late) Apparao, aged 31 years, R/o. D.No. 1-15, Sali Veedhi, Old Pendurthi, Visakhapatnam.

పై వాది, పైన పేర్కొనబడిన దావాను ప్రతివాదులైన మీపై కోర్టులో దాఖలు చేసియున్నారు. తమరు హాజరు నిమిత్తం కోర్టు వారు పై కేసును **తేది 02-09-2024న** వాయిదా వేయడం జరిగింది. కావున మీరు స్వయంగా గాని లేక సరైన బొగట్టా ఇవ్వబడిన అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టులో **తేదీ 02-09-2024న ఉదయం 10:30 గంటలకు** హాజరై మీ వాదన పెట్టుకొనవలెను, లేనిచో సదరు కోర్టు వారు మీకు పరోక్షముగా కేసును తీర్మానించెదరు అని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను.

VAGUAPALLI CHINNA RAO
Advocate and Notary
Standing Council, GVMC,
Zone-8, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE
AT: NARSIPATNAM
CREDITOR I.P. No. 4/2022

Between:
Sathi China Veera Venkata Satyanarayana Reddy ...Petitioner (Creditor)
And:
Gavireddy Varalamma & 14 others ...Respondents

NOTICE

To,
R-6: Pyla Gangadurga Lakshmi,
W/o. Setti Simhachalam Naidu, Aged 28 years, R/o. D.No.9-21, Chikkudupalem Village, Gummidigonda Post, Nathavaram Mandal, Visakhapatnam District.
R-14: Reddi Sai Lakshmi,
S/o. Reddi Kondababu, Aged 23 years, R/o. D.No.6-24-128/2, Velama Street Narsipatnam Village & Mandal, Visakhapatnam District.
R-15: Singampalli Satya Sivamurthy,
S/o. Singampalli Atchiyyanaidu, Aged 29 years, R/o. D.No.7-92, 7th Ward, Balighattam Village, Narsipatnam Mandal Visakhapatnam District.

Please take notice that the above named Petitioner has instituted the above IP to declare the respondents 1 to 3 as insolvents and for other reliefs. The Honourable Court was pleased to Order notices to you all through this paper publication for your appearance either in person or through your respective counsels on **29-08-2024** and duly instructed and able to answer all material questions relating to the above I.P.No.4/2022 on **29-08-2024 at 10:30 A.M.** in default of your appearance on that day, the above IP will be heard and determined in your absence.

(By the Order of the Hon'ble Court)
P.SUBBA REDDY,
SRIKAGOLAPU VENKATA RAMANA,
Advocates, Visakhapatnam,
Cell: 7386239666

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE
AT: VISAKHAPATNAM
I.A.565/2022 in A.S.118/2020

Between:
1) Sri Pitta Ram Babu (died) ...Appellant
2) Smt. Pitta Sati Devi & 2 others ...Petitioners/Proposed Appellants
And:
Sri Pitta Appala Naidu ...Respondent/Respondent

NOTICE

To,
Respondent:
Sri Pitta Appala Naidu,
S/o.late Pitta Tatayya, Hindu, aged 70 years, R/at D.No.39-14-35, Madhavadhara, Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam in I.A.565/2022 in A.S.118/2020 on **29-08-2024** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(This is the Order of Hon'ble Court of the II Addl. District and Sessions Judge At Visakhapatnam)
D.V.V.R. PRATAP,
R. SARADA NAGARJUN,
Advocates,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE
AT: VISAKHAPATNAM
I.A.563/2022 in A.S.118/2020

Between:
1) Sri Pitta Ram Babu (died) ...Appellant
2) Smt. Pitta Sati Devi & 2 others ...Petitioners/Proposed Appellants
And:
Sri Pitta Appala Naidu ...Respondent/Respondent

NOTICE

To,
Respondent:
Sri Pitta Appala Naidu,
S/o.late Pitta Tatayya, Hindu, aged 70 years, R/at D.No.39-14-35, Madhavadhara, Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam in I.A.563/2022 in A.S.118/2020 on **29-08-2024** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(This is the Order of Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam)
D.V.V.R. PRATAP,
R. SARADA NAGARJUN,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE
AT: VISAKHAPATNAM
I.A.302/2020 in A.S.118/2020

Between:
1) Sri Pitta Ram Babu (died) ...Appellant
2) Smt. Pitta Sati Devi & 2 others ...Petitioners/Proposed Appellants
And:
Sri Pitta Appala Naidu ...Respondent/Respondent

NOTICE

To,
Respondent:
Sri Pitta Appala Naidu,
S/o. Late Pitta Tatayya, Hindu, aged 70 years, R/at D.No.39-14-35, Madhavadhara, Visakhapatnam.Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam in I.A.302/2020 in A.S.118/2020 on **29-08-2024** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(This is the Order of Hon'ble Court of the II Addl. District and Sessions Judge At Visakhapatnam)
D.V.V.R. PRATAP,
R. SARADA NAGARJUN,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE
AT: VISAKHAPATNAM
I.A.562/2022 in A.S.118/2020

Between:
1) Sri Pitta Ram Babu (died) ...Appellant
2) Smt. Pitta Sati Devi & 2 others ...Petitioners/Proposed Appellants
And:
Sri Pitta Appala Naidu ...Respondent/Respondent

NOTICE

To,
Respondent:
Sri Pitta Appala Naidu,
S/o. Late Pitta Tatayya, Hindu, aged 70 years, R/at D.No.39-14-35, Madhavadhara, Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam in I.A.562/2022 in A.S.118/2020 on **29-08-2024** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(This is the Order of Hon'ble Court of the II Addl. District and Sessions Judge At Visakhapatnam)
D.V.V.R. PRATAP,
R. SARADA NAGARJUN,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE
AT: VISAKHAPATNAM
I.A.564/2022 in A.S.118/2020

Between:
1) Sri Pitta Ram Babu (died) ...Appellant
2) Smt. Pitta Sati Devi & 2 others ...Petitioners/Proposed Appellants
And:
Sri Pitta Appala Naidu ...Respondent/Respondent

NOTICE

To,
Respondent:
Sri Pitta Appala Naidu,
S/o. Late Pitta Tatayya, Hindu, aged 70 years, R/at D.No.39-14-35, Madhavadhara, Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam in I.A.564/2022 in A.S.118/2020 on **29-08-2024** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(This is the Order of Hon'ble Court of the II Addl. District and Sessions Judge At Visakhapatnam)
D.V.V.R. PRATAP,
R. SARADA NAGARJUN,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE
AT: VISAKHAPATNAM
A.S.118/2020

Between:
1) Sri Pitta Ram Babu (died) ...Appellant
2) Smt. Pitta Sati Devi & 2 others ...Petitioners/Proposed Appellants
And:
Sri Pitta Appala Naidu ...Respondent/Respondent

NOTICE

To,
Respondent:
Sri Pitta Appala Naidu,
S/o. Late Pitta Tatayya, Hindu, aged 70 years, R/at D.No.39-14-35, Madhavadhara, Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the II Addl. District and Sessions Judge at Visakhapatnam in A.S.118/2020 on **29-08-2024** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(This is the Order of Hon'ble Court of the II Addl. District and Sessions Judge At Visakhapatnam)
D.V.V.R. PRATAP,
R. SARADA NAGARJUN,
Advocates, Visakhapatnam

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి -తగరపువలస : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం కళాశాలలో బహుమతులు ప్రదానం చేశారు. క్విజ్, చిత్ర లేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జెఎన్‌టియు జివి విసి డాక్టర్ డి.రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ జి.జయసుమ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ షరీఫ్, అధ్యాపకులు పాల్గొన్నారు

హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లోడగలపాలెం గ్రామంలో ప్రజలకు, యువతకు హెచ్‌ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం పిహెచ్‌సి వైద్యాధికారులు ఎం.గంగు నాయుడు, సహజన్ సాధియా, కృష్ణమోహన్, పార్వతమ్మ, గారపాటి అరుణ, సచివాలయ, ఎస్‌విడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీచ్‌లో పర్యాటకులను రక్షించిన లైఫ్‌గార్డులు

ప్రజాశక్తి -మధురవాడ : రుషికొండ బీచ్‌లో మునిగిపోతున్న ముగ్గురు పర్యాటకులను జివిఎంసి లైఫ్ గార్డులు రక్షించారని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన 20 మంది శనివారం రుషికొండ బీచ్‌లో స్నేహితులతో కలిసి గడిపేందుకు వచ్చారు. వారిలో దీపక్ (15), నితిన్ (15), కౌశిక్ (18) రిప్ కరెంటులో పడి మునిగిపోతుండడాన్ని లైఫ్‌గార్డులు సతీష్, రాజు గమనించారు. వారు వెంటనే లోపలకు వెళ్లి వారిని రక్షించి బయటకి తీసుకొచ్చారు. బీచ్‌లో దిగి అపాయం తెచ్చుకోవద్దని అదనపు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

భూలోకమాత పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం భూలోక మాత పండగను ఆదివారం ప్రశాంతంగా జరుపుకోవాలని నార్త్ ఎసిపి సునీల్ కుమార్ సూచించారు. భూలోక మాత ఉత్సవ కమిటీ రెండు వర్గాల నాయకులతో శనివారం రాత్రి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక వర్గం వారు ఆదివారం పండగకు పర్మిషన్ తీసుకున్నందున మరో వర్గం వారు ఎలాంటి ఆటంకాలు కలిగించ రాదన్నారు. రెండో వర్గం వారు అనువైన రోజు జరుపుకోవాలని, వారికెవరూ అభ్యంతరం చెప్పరాదన్నారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : వరి పంటలో సస్య రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. భీమిలి మండలం తాటితూరులో శనివారం పొలంబడి, ఆర్‌బికెలో గ్రామ సభ నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయప్రసాద్ సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పంటలకు తెగుళ్ల సోకితే ఏ విధమైన రసాయనాలు వాడాలో వివరించారు. మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలిపారు. ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి వర్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.శివకోమలి, ఆర్‌బికె సిబ్బంది స్వాతి, స్రవంతి, హరీష్, రమేష్ పాల్గొన్నారు.

గ్రామసభలో రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాఖ ఎడి విజయప్రసాద్

రవీంద్రభారతిలో అగ్రికల్చరల్ ఫెస్ట్

అగ్రికల్చరల్ ఫెస్ట్‌ను తిలకిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం రవీంద్రభారతి పాఠశాలలో అగ్రి నోవా (అగ్రికల్చరల్ ఫెస్ట్) కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశాఖపట్నం జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతిలో వ్యవసాయం ఒక కీలక అంశం అన్నారు. నిర్దిష్టమైన పద్ధతిలో మొక్కలను, జంతువులను పెంచి పోషించడం, తద్వారా ఆహారాన్ని, మేత, నార, ఇంధనాన్ని ఉత్పత్తి చేయడమే వ్యవసాయం ముఖ్య లక్ష్యమన్నారు. విశిష్ట అతిథి ఎపిసిఎన్ఎఫ్ డిపి ఎ.మోహనరావు మాట్లాడుతూ, దేశానికి వ్యవసాయం వెన్నెముక వంటిదన్నారు. కొత్త వ్యవసాయ పద్ధతులను అవలంభించి పురోగతిని సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వ్యవసాయ నమూనాలను అతిథులు పరిశీలించారు. కార్యక్రమంలో నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్, సిజిఎం జిఆర్.వసంత, పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుళ నైపుణ్యాలతో యువత సుసంపన్నం కావాలి

ప్రజాశక్తి-విశాఖపట్నం : బహుళ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని ఎయు రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు సూచించారు. ఎయు ఇంజినీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ఎయు స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఎయు సిబ్) బిబిఎ విద్యార్థుల గ్యాడ్యుయేషన్ డే వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి కారకులుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిలుస్తారన్నారు. వారి నిస్వార్ధ సేవలు, కృషిని గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులు ఫైనాన్షియల్, మార్కెటింగ్, హెచ్‌ఆర్ స్కిల్స్‌ను కలిగి ఉండాలన్నారు.

ఎయు సిబ్ గౌరవ సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ, అభ్యసనం నిరంతర ప్రక్రియగా కొనసాగాలన్నారు. ఇక్కడ వర్సిటీలో చదువుకున్న కాలంలో నేర్చుకున్న అంశాలకు మరింత జ్ఞానాన్ని జోడిస్తూ ముందుకు సాగాలన్నారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహంకాళి ఉద్యోగ్ లిమిటెడ్, ఇండియా జోనా ఆన్‌లైన్ కామర్స్ సంస్థల నిర్వాహకులు హర్ష పగారియా, భావన పగారియా, ఏయూ సిబ్ ఆచార్యులు తదితరులు ప్రసంగించారు.

నేరాలు ఘోరాలు

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

18 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం

ప్రజాశక్తి -మధురవాడ : పోతినమల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. అతని నుంచి 18 తులాల బంగారం, 20 తులాల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు నేర విభాగపు డిసిపి వెంకటరత్నం తెలిపారు. పిఎం.పాలెం స్టేషన్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జివిఎంసి ఆరో వార్డు పరిధి ఆర్‌హెచ్ కాలనీలో కె.ధనుంజయరావు తన కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడని తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 5వ తేదీన భార్య అనారోగ్యం కారణంగా ఇంటికి తాళం వేసుకొని ఆసుపత్రికి వెళ్లారని పేర్కొన్నారు. ధనుంజయరావు తిరిగి వచ్చేసరికి ఇంటి ప్రధాన తలుపు తాళం పగలగొట్టి ఉందని, ఇంట్లో బీరువాలోని 18 తులాల బంగారం, 20 తులాల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించి పిఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసిన నేర విభాగం పోలీసులు చేపట్టిన విచారణలో అదే కాలనీకి చెందిన ఆనంద్, చరణ్‌తో పాటు బాబా కాలేజ్ సమీపంలో ఉన్న బి2 కాలనీకి చెందిన కోరాడ కరుణకుమార్ ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించినట్లు చెప్పారు. కరుణకుమార్‌ను అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుని నుంచి వస్తువులను స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ కేసును ఛేదించిన హసీనా బేగం, రమేష్, రవినాయక్, జేయం మల్లిక్‌ను ఆమె అభినందించారు.

ఇటీవల పోతినమలయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీరాం ప్రాపర్టీ వద్ద ఒక కిలో 40 గ్రాములు బంగారంతో పాటు రూ.20 లక్షలు నగదు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ చోరీపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతుందన్నారు. పలు కాలనీ వాసులు అందరూ కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఎడిసిపి మహేష్, ఎస్ఐ రంభ శ్రీనివాసరావు ఉన్నారు.

ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీ

రూ.14.17 లక్షలు అపహరణ

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక మెయిన్ రోడ్‌లో గల ఎస్బిఐ ఎటిఎంలో శుక్రవారం భారీ చోరీ జరిగింది. దండగలు సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో చోరీకి పాల్పడిన సమయం పూర్తిగా స్పష్టత లేదు. గ్యాస్ కట్టర్ ఉపయోగించి ఏటీఎంను పగలగొట్టి రూ.14,17,000 దుండగులు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పరవాడ డిఎస్‌పి సత్యనారాయణ, ఎలమంచిలి సీఐ గఫూర్, స్థానిక ఎస్సై ప్రసాదరావు, పలువురు పోలీస్ సిబ్బంది చోరీ జరిగిన ప్రాంతాన్ని శనివారం ఉదయం పరిశీలించారు. నిందితుల ఆచూకీ కోసం అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సిఐ వివరించారు.

PUBLIC NOTICE

General Public are hereby called upon that one of my client intends to purchase the Baler boy machine vide No.Jacktech hydraulics NV-10X3/8” Pre.350 BAR from Mrs. Vadlamudi Naga Lalitha, W/o. Vadlamudi Jagadeswararao, In pursuance of my client's intention to purchase the Baler boy machine vide No. Jacktech hydraulics NV-10X3/8” Pre.350, my client is proceeding ahead to purchase the property.

My client therefore calls upon the General Public by way of this Public Notice for objections or claims, if any, on the below mentioned schedule property within seven (07) days from the date of this Public Notice to contact his counsel at the below mentioned address with all the necessary proof, else my client shall deem that there are no objections or claims or whatsoever in nature and shall proceed ahead to purchase the property on my client's name in due process of law.

KANNURU APPALA NAIDU, Advocate
#43-11-51, Flat No.501, Subbalakshmi Nagar
Railway New Colony, Visakhapatnam-16.
Cell: 9490057973

IN THE HON’BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM O.S.14/2024

Between:
1) **Sri PVLN Sharma,**
Rep. by his GPA Holder
2) **Sri Yechuri Vikramaditya Sharma**
...Plaintiff
And:
Jerripothula Vandana & another
…Defendants

NOTICE

To,
D-2:Sri Addala Venkata Varma Raju
S/o. Sri Addala Krishnam Raju,
R/at. Flat No.FF-2,
Imperial Heights Apartments,
Chinna Bazar, Bank Road,
Bheemunipatnam,
Visakhapatnam.

Whereas the above named plaintiff is filed the above suit for permanent injunction against you and the same stands posted to **06-09-2024** for notice to you.You are hereby called upon to appear on **06-09-2024** at **10:30 A.M.,** before the above Court either in person or by a Pleader to answer the above suit or else the matter will be disposed of in your absence according to law.

(By Order of the Hon’ble Court)
K. PRABHAVATHI,
Advocate,
Visakhaptanam-17
Cell: 9440435309.

IN THE HON’BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM I.A. 131/2024 in O.S.14/2024

Between:
1) **Sri PVLN Sharma,**
Rep. by his GPA Holder
2) **Sri Yechuri Vikramaditya Sharma**
...Petitioner
And:
Jerripothula Vandana & another
…Respondents

NOTICE

To,
R-2:Sri Addala Venkata Varma Raju
S/o. Sri Addala Krishnam Raju,
R/at. Flat No.FF-2,
Imperial Heights Apartments,
Chinna Bazar, Bank Road,
Bheemunipatnam, Visakhapatnam.

Whereas the above named petitioner is filed the above I.A. for ad-interim injunction restraining the defendants, their men, agents, representatives and servants from ever interfering with the possession of the plaintiff over the plaint schedule property against you and the same stands posted to **06-09-2024** for notice to you.You are hereby called upon to appear on **06-09-2024** at **10:30 A.M.,** before the above Court either in person or by a Pleader to answer the above suit or else the matter will be disposed of in your absence according to law.

(By Order of the Hon’ble Court)
K. PRABHAVATHI,
Advocate, Visakhaptanam-17
Cell: 9440435309.

IN THE HONOURABLE COURT OF THE IIND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE AT PARVATHIPURAM. IA.No.178/2023 & I.A.No. / in O.S.No.10/2020.

Between:-
Sri K. Prasad Reddy and another.
......Petitoners/Plaintiffs.
AND:
Smt. Chelikani Venkata Satya Lakshmi, etc...
.......Respondents/Defendants.
To:
The addresses of the 4th Respondent/4th Defendant:

Smt.Chelikani Sarada Devi,
W/o late Sriranganayakulu,
residing at Door No.5-118-4/2, EIG-38,
North Extension, Hill View Park,
Seethammadhara, Visakhapatnam Urban,
P.T. Colony, Visakhapatnam-13.

Please take notice that the above suit and petitions filed by the petitioners/plaintiffs against you and others, which is posted to **28-08-2024** and you and the other respondents/defendants are directed to appear before the said Honourable Court at **10-30 A.M.** either personally or through an advocate, failing which the matter will be decided in your absence with the material available on record.

K.V.N.Thammanna Setty
Advocate for the Petitioners/Plaintiffs
VIZIANAGARAM

IN THE HONOURABLE COURT OF THE IIND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE AT PARVATHIPURAM. I.A.No.179/2023 in I.A.No.260/2020 in O.S.No.10/2020.

Between:-
Sri K. Prasad Reddy and another.
.........Petitoners/Plaintiffs.
AND:
Smt. Chelikani Venkata Satya Lakshmi, etc...
......Respondents/Defendants.
To:
The addresses of the 4th Respondent/4th Defendant:

Smt.Chelikani Sarada Devi,
W/o late Sriranganayakulu,
residing at Door No.5-118-4/2, EIG-38,
North Extension, Hill View Park,
Seethammadhara, Visakhapatnam Urban,
P.T. Colony, Visakhapatnam-13.

Please take notice that the above suit and petitions filed by the petitioners/plaintiffs against you and others, which is posted to **28-08-2024** and you and the other respondents/defendants are directed to appear before the said Honourable Court at **10-30 A.M.** either personally or through an advocate, failing which the matter will be decided in your absence with the material available on record.

K.V.N.Thammanna Setty
Advocate for the Petitioners/Plaintiffs
VIZIANAGARAM

తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నేతలు

ఆక్రమణలపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 65వ వార్డు టిడ్కో నివాసాల సమీపంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి బాధ్యులపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని వార్డు టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు వార్డు టిడిపి అధ్యక్షుడు రట్టి వాసు ఆధ్వర్యాన పెదగంట్యాడ తహశీల్దార్ రామారావుకు శనివారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్నా చర్యలు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారని, ఈ అంశాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిగటాపు సుజాత, సమ్మిడి ఉమ, పోతిన వెంకటేశ్వరరావు, సింగంపల్లి దేముడు, కోరుకొండ మంగ, భాస్కరరావు, ప్రసాద్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గంటా శ్రీనివాసరావు తదితరులు

జ్యోతికి స్వర కోకిల బిరుదు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సినీ నేపథ్యం గాయకులు వి.రామకృష్ణ 78వ జయంతి సందర్భంగా ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు, విశాఖ పౌర గ్రంథాలయంలో ప్రముఖ గాయని గారపాటి జ్యోతిని స్వర కోకిల బిరుదుతో సత్కరిస్తున్నట్లు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. ఎంవిపి కాలనీలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో శనివారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా జన హృదయాల్లో నిలిచిపోయే గీతాలు ఆలపించిన వి.రామకృష్ణ పాడిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, రచయిత పి.శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

బొత్సకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నేతలు

బొత్సకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి- గోపాలపట్నం : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను నగరంలోని ఆయన నివాసంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, జివిఎంసి డిప్యూటీ మేయర్ శ్రీధర్, వైసిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్ ముమ్మన దేవుడు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 40 మందికి భీమిలి 15వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి సౌజన్య రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

విష సంస్కృతి నుంచి యువతను రక్షించాలి

సిపిఎం కార్పొరేటర్ గంగారావు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగ విషసంస్కృతిపై యువతను జాగృతం చేస్తూ వారిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. జగదాంబ జోన్ సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యాన మాదకద్రవ్యాల వినియోగం, విష సంస్కృతి నుంచి యువతను జాగృతం చేసే కార్యక్రమంలో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో శనివారం గంగారావు నాయకత్వంలో పాదయాత్ర నిర్వహించారు. కనకల దిబ్బ, గంగూల దిబ్బ, డాబాగార్డెన్స్, చాకలి గెడ్డ ప్రాంతాలలో యువతకు గ్రూపు సమావేశాలు నిర్వహించారు. సింగ్ హోటల్ జంక్షన్ వద్ద భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో గంగారావు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వీటి వల్ల జరిగే అనర్థాలపై యువతను, కార్మికులను జాగృతం చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన అల్లూరి సీతారామరాజు భవనంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై సదస్సు నిర్వహిస్తున్నామని, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ నాయకులు కెవిపి చంద్రమౌళి, కళాధర్, బంగారు నాయుడు, డివైఎఫ్ఐ నాయకులు కె.సంతోష్‌కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నర్సింగరావు, జనార్దనరావు, ప్రసాద్, నాయుడు, శ్రీను, లక్ష్మి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల కనుసన్నల్లోనే యుద్ధాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : పెట్టుబడి దారుల కనుసన్నల్లోనే యుద్ధాలు జరుగుతున్నాయని యుపిఎస్‌సి పూర్వ సభ్యులు, పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కెఎస్.చలం ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) 67వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 'పొరుగుదేశాల్లో యుద్ధాలు - భారత్‌పై వాటి ప్రభావం' అనే అంశంపై ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య కెఎస్.చలం హాజరై మాట్లాడారు. భారత దేశం అలీన విధానాన్ని పాటించి ఇతర దేశాలతో సత్ సంబంధాలు కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇతర దేశాల్లో దాదాపు 2 కోట్ల మంది భారతీయులు ఉన్నారని, వారి ద్వారా జాతీయ ఆదాయంలో సుమారు 4 శాతం సమకూరుతుందని వివరించారు. సౌదీ అరేబియా, దుబాయ్ వంటి దేశాల్లో మధ్యతరగతికి దిగువన ఉన్న వారు ఎంతోమంది కార్మికులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలతో సత్సంబంధాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత లేదని, కనీస అవసరాలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇఫ్యాఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకర్ మాట్లాడుతూ యుద్ధ ప్రభావాలు వలన ఉద్యోగాలకు ముప్పు ఏర్పడుతుందన్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం వల్ల చమురు ధరలు పెరిగాయన్నారు.

ఐద్వా ప్రతినిధి ఆచార్య ప్రియాంక మాట్లాడుతూ, యుద్ధం వద్దు - శాంతే ముద్దు అనే నినాదంతో భారత్ ముందుకెళ్లాల్సి ఉందన్నారు. అమెరికా సామ్రాజ్య వాద ధోరణితో ఉక్రెయిన్ పాలస్తీనాలు బలిపశువుగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (సామ్నా) రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, బిగ్ టీవీ చీఫ్ న్యూస్ ప్రెజెంటర్ నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.రాము, ప్రధాన కార్యదర్శి ఆర్.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

22న ఉత్తరాంధ్ర జాతర

ఉత్తరాంధ్ర జాతర రోలర్ ట్రోఫీ, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణమూర్తి తదితరులు

ప్రజాశక్తి-సీతమ్మధార : తరతరాలుగా ఆదరణ కలిగి ఉన్న ఉత్తరాంధ్ర కళలను భవిష్యత్తు తరాలకు తెలియజేసేందుకు ఈ నెల 22న విశాఖలో 'ఉత్తరాంధ్ర జాతర' కార్యక్రమం నిర్వహించనున్నట్లు రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వివి.రమణమూర్తి తెలిపారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా నగరంలోని గురజాడ కళాక్షేత్రంలో సుమారు 2వేల మంది సమక్షంలో భారీగా కళా జాతర ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి వంగలపూడి అనిత, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సినీ కమేడియన్ బ్రహ్మానందం, స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కళాకారులు హాజరు కానున్నట్లు తెలిపారు. కళా సంఘాల ప్రతినిధులతో కలిసి రమణమూర్తి 'పౌర గ్రంథాలయం'లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మరుగున పడిపోతున్న సుమారు 50 కళలను ఆ రోజు బీచ్ రోడ్డులో కనీసం 2వేల మంది కళాకారులు ప్రదర్శించనున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర జానపద జాతరను అందరూ వచ్చి ఆదరించాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించి రోలర్ ట్రోఫీ, పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత, ఆచార్య డీవీ సూర్యారావు, ప్రముఖ కళాకారులు చిన్నారెడ్డి, విక్రమ్ గౌడ్, చలసాని కృష్ణ ప్రసాద్, ధనుంజయ్, వి.త్రినాథ్, బాదంగీర్ సాయి, వీర్రాజు, కొణతాల రాజు, వర్రె నాంచారయ్య, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైకి మురుగునీరు

గాంధీనగర్‌లో దుర్గంధం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధి గాంధీనగర్‌లో కాలువలు పొంగిపొర్లడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాంధీనగరలో ఉన్న మురుగు నీటి కాలువల్లోని పూడికలను ఎడాది కాలం నుంచి తీయలేదు. కాలువలు చెత్తతో నిండిపోవడంతో వర్షం వచ్చినప్పుడు మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఆ మురుగు నీరు రోడ్డు ప్రవహించడంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది. ఆ రోడ్డుపై ప్రయాణానికి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈగలు, దోమలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బంది స్పందించి కాలువల్లో మురుగును తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

కాలువ నుంచి రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తున్న మురుగు నీరు

విజయం సాధించిన కార్తికేయరెడ్డితో కుటుంబ సభ్యులు

ప్రిన్స్ వరల్డ్ -2024గా కార్తికేయరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ పేరుతో అంతర్జాతీయ స్థాయి మోడలింగ్ పోటీల్లో థాయ్‌లాండ్ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన విశాఖకు చెందిన బాలుడు కార్తికేయరెడ్డి సత్తా చాటి ప్రిన్స్ వరల్డ్ 2024 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇటీవల బ్యాంకాక్‌లో జరిగిన వరల్డ్ ఫైనల్స్‌లో ఎనిమిదేళ్ల కార్తికేయరెడ్డి అన్ని అంశాలలోనూ ప్రతిభను కనబరచి ప్రిన్స్ విభాగంలో విజేతగా నిలిచి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. నాలుగో తరగతి చదువుతున్న కార్తికేయ ఈ పోటీల్లో అత్యంత ప్రతిభా పురస్కారం సబ్ టైటిల్‌ను కూడా సాధించాడు. గతంలోనూ కొలకత్తాలో జాతీయ స్థాయి మోడలింగ్ పోటీల్లో మొదటి స్థానాన్ని, రాష్ట్రస్థాయిలో జరిగిన స్టార్ కిడ్స్ సీజన్-2, ఆంధ్ర ఫ్యాషన్ వీక్‌లో కూడా పాల్గొని విజేతగా నిలిచాడు. బాలుడి తండ్రి విజె శ్రీనివాస్‌రెడ్డి ఇఐఎల్‌లో ఎజిఎంగా, తల్లి పావనీలత బిహెచ్ఇఎల్‌లో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడి విజయం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రక్షా బంధన్‌తో అనుబంధం మరింత బలం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రక్షా బంధన్ పండగ ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడుతుందని సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ జిఎస్ఎన్.రాజు అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీలు ఆధ్వర్యాన శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖలో ఏటా బ్రహ్మకుమారి సంస్థ ద్వారా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బ్రహ్మ కుమారీ సంస్థ ప్రతినిధి బికె.రామేశ్వరి మాట్లాడుతూ, దేశంలో ఉత్తరాన రాఖీ పౌర్ణమి, దక్షిణంలో జంధ్యాల పౌర్ణమిగా జరుపుకుంటారని తెలిపారు. యుద్ధానికి వెళ్లే ముందు వీరులకు మహిళలు రక్షా బంధన్ కడతారని చెప్పారు. రక్షా బంధన్ ద్వారా ప్రేమ, అనురాగం, ఆప్యాయత వెల్లివిరుస్తాయన్నారు. సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు, అనూరాధ, భవాని, సుమ, వెంకటరత్నం పాల్గొన్నారు.

జూనియర్ వైద్యురాలిపై హత్యాచారాన్ని ఖండిస్తూ..

వెల్లువెత్తిన నిరసనలు

ఐఎంఎ పిలుపుతో వైద్యులు, సిబ్బంది ర్యాలీలు, మానవహారాలు

యలమంచిలిలో నిరసన తెలుపుతున్న వైద్యులు, ఎస్ఎఫ్ఐ నేతలు

జివిఎంసి వద్ద వైద్యులు, వైద్య సిబ్బంది కొవ్వొత్తులతో నిరసన

కొవ్వొత్తులతో చిన్నారుల నిరసన

నిరసన తెలుపుతున్న మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

కోల్‌కతా ఆర్‌జి కార్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టరుపై సామూహిక అత్యాచారం, హత్యకు పాల్పడిన దుండగులందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) పిలుపు మేరకు జిల్లాలో శనివారం నిరసనలు హోరెత్తాయి. జిల్లా ఆసుపత్రి నుండి పిహెచ్‌సిల వరకు అన్ని ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు నిరసన ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు.

అనకాపల్లి : ఐఎంఎ పిలుపు మేరకు అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. మహిళా వైద్యురాలిపై ఆసుపత్రిలోనే హేయమైన దుర్ఘటన జరగడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి నిరసనకు ఎపి మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మద్దతు తెలియజేసింది. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి : జూనియర్ డాక్టర్ హత్యాచార సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ యలమంచిలిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు మురళికి వినతి పత్రం సమర్పించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ నీహారిక డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్.శివాజీ, బాలాజీ, డివైఎఫ్ఐ, ఎపివివిపిజెఎసి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురం, హరిపాలెం గ్రామాల్లో ఆయా నిరసన ర్యాలీలు నిర్వహించి మానవహారాలు చేపట్టారు. కార్యక్రమాల్లో హరిపాలెం, అచ్యుతాపురం, భీమిలి, వాడచీపురపల్లి వైద్యాధికారులు వసంత కుమార్, శ్రావ్య, వెంకటేష్ క్రాంతి, సిహెచ్‌ఓ వేణుగోపాల్, వైద్య సిబ్బంది సూరిశెట్టి శ్రీనివాస్, సునీత, ఉమామహేష్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా పాల్గొన్నారు.

మునగపాక : మునగపాక పీహెచ్సీ వైద్యులు డాక్టర్ విమలగిరి, డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో నిరసన ర్యాలీ, మానవహారం చేపట్టారు. అత్యవసర సేవలు తప్ప మిగిలిన వైద్య సేవలను బహిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవల్లిక, సిహెచ్‌ఓ ఆర్.దేవకాంత, వైద్య సిబ్బంది ఎం నాగేశ్వరరావు, సీతామహాలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని లంకవానిపాలెం, చౌడువాడ దేవరాపల్లి మండలం వేచలం పిహెచ్‌సిలతో పాటు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చెందిన వైద్యులు, అన్ని రకాల వైద్య సిబ్బంది, ఆశాలు సిహెచ్‌సి నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. వీరికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, సిఐటియు నాయకులు ఈర్లె నాయుడుబాబు మద్దతు తెలిపారు కార్యక్రమంలో వైద్యులు నందకిషోర్, కుసుమ, నిర్మల, శైలజ, సురేష్ కుమార్, సాయికిరణ్, పూజ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని బుచ్చయ్యపేట, తురకలపూడి పిహెచ్‌సిల పరిధిలోని వైద్యులు, సిబ్బంది ఆశా కార్యకర్తలు నిరసనలు వ్యక్తం చేశారు. నిందితులను శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సంధ్యారాణి, వెంకటకృష్ణ, సిహెచ్‌ఓ త్రిమూర్తులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట, తాళ్లపాలెం వైద్య ఆరోగ్య సిబ్బంది పిహెచ్‌సిల్లో సాధారణ సేవలను నిలుపుదల చేసి మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వైద్యాధికారులు ఎస్.తిరుపతిరావు, యశోద, ఎ.మనీషా, పారామెడికల్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

కోటవురట్ల : పశ్చిమ బెంగాల్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనకు నిరసనగా శనివారం వైద్యులు నిరసన చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి అమానవీయ సంఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.

నాతవరం : నాతవరం, గుడిపూడి పిహెచ్‌సిల్లో వైద్య సిబ్బంది నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసన్న, ప్రియాంక, ఎంపిహెచ్‌ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట, రావికమతం పిహెచ్‌సి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రజని, మోహిని, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యాన

అనకాపల్లి : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారానికి నిరసనగా శనివారం ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, నెహ్రూ చౌక్ జంక్షన్‌లో మానవహారంగా చేపట్టారు. దోషులను కఠినంగా శిక్షించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి వరలక్ష్మి, సహాయ కార్యదర్శి జి.సుభాషిణి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.బాలాజీ, పి.కృప, సిహెచ్ లక్ష్మణ్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కశింకోట : ఐద్వా ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో కశింకోటలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి.వరలక్ష్మి ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి : ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో భారీ విద్యార్థులతో భారీ మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.బాబ్జి, జి.ఫణీంద్రరావు, జగదీష్, చందు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్ : నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతాకృష్ణ మాట్లాడుతూ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ నాయకులు గౌతమ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్, మోహన్ సాయి పాల్గొన్నారు.

పెందుర్తి : ఐద్వా పెందుర్తి జోన్ కమిటీ ఆధ్వర్యాన పెందుర్తి రైతు బజారు వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు బి.రమణి, సిఐటియు నాయకులు శంకరరావు, ప్రభుదేవా, ఈశ్వరరావు, బాబూరావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : తోకాడ సమైఖ్య అపార్ట్‌మెంట్ అసోసియేషన్, ఐద్వా ఆధ్వర్యాన కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. సమైఖ్య అపార్ట్మెంట్ నుంచి కుంచమాంబ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తవిటయ్య, శ్రీనివాస్‌చౌదరి, తవుడన్న, రమణ, వరలక్ష్మి, పద్మ, శాంతి, డాక్టర్లు మౌనిక, డి.భాను పాల్గొన్నారు.

గొలుగొండ : చీడిగుమ్మల పీహెచ్‌సి వద్ద వైద్యాధికారి ధనుంజై ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

నర్సీపట్నం టౌన్ : ఐఎంఎ వైద్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఐఎంఎ భవనం నుంచి ఏరియా ఆసుపత్రి, కృష్ణాబజారు, అబీద్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎంఎ అధ్యక్షులు మారుతి కృష్ణ మాట్లాడుతూ, ఈ సంఘటన అత్యంత దుర్మార్గమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమలో వైద్యులు నళినిప్రసాద్, మడ్డు ఇందిరాదేవి, మడ్డు వెంకటరమణ, మహేష్, రాజు, గోవిందు, నాగేశ్వరరావు, గౌతమి, మనోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : నక్కపల్లిలో సిహెచ్‌సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. గొడిచెర్లలో పీహెచ్‌సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నిరసన తెలియజేశారు.

కోటవురట్ల : మండల కేంద్రంలో కోటవురట్ల గ్రామానికి చెందిన యువకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

గోపాలపట్నం : గోపాలపట్నం జంక్షన్ వద్ద ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. వీరికి పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సంఘీభావం తెలిపారు.

తగరపువలస : సంగివలస ఎన్‌ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య విద్యార్థులు స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తగరపువలస జంక్షన్‌లో మానవహారం నిర్మించారు.

ఆనందపురం : వేములవలస బిపి కల్లాలు రోడ్డులో డాక్టర్ లక్ష్మణ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు బి.లక్ష్మణ్, సిహెచ్.త్రినాధ రావు, యమున తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని నీలకుండీల వద్ద శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పాకల శ్రీవల్లి ప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ జంక్షన్ వద్ద వైద్యులు, వైద్యులు తల్లిదండ్రులు, యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. యూస్ కార్యదర్శి పరంధామయ్య ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

చోడవరం : కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా ఐఎంఎ చోడవరం శాఖ అధ్యక్షులు డాక్టర్ బండారు సత్యనారాయణ ఆధ్వర్యాన వైద్యులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రేపాక బంగారు కృష్ణ, దేవరపల్లి రవి, గాయత్రి, రాందేవ్, సత్యనారాయణ, సతీష్, జ్యోతిర్మయి, సంకీర్తన, దినేష్ పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ల భారీ దీక్ష

విశాఖ కలెక్టరేట్ : కొల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని విశాఖ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.పృధ్వీరాజ్, కార్యదర్శి వై.రాజవివేక్ డిమాండ్ చేశారు. హత్యాచార ఘటనను ఖండిస్తూ విశాఖలో జూనియర్ డాక్టర్స్ చేపట్టిన నిరసన ఐదో రోజుకు చేరింది. దీనిలో భాగంగా శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జూనియర్ డాక్టర్లు భారీ రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంట్రల్ హెల్త్ కేర్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత వారంతా ఆంధ్ర మెడికల్ కాలేజ్ నుంచి కెజిహెచ్, వాచ్‌హౌస్ జంక్షన్, జగదాంబ జంక్షన్, జిల్లా కోర్టు, గొల్లలపాలెం మీదుగా జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : హోం మంత్రి అనిత

జూనియర్ వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్ల దీక్షలకు ఆమె శనివారం మద్దతు తెలిపి మాట్లాడారు.

జూడాల దీక్షలకు సిపిఎం మద్దతు

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జూనియర్ డాక్టర్లు చేపట్టిన ఆందోళనకు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మద్దతు తెలిపి మాట్లాడారు. హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. వైద్యులకు విధి నిర్వహణలో రక్షణ లేకపోవడం అత్యంత ఆందోళనకరమన్నారు. దుర్ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు డాక్టర్ బి.గంగారావు, జిల్లా నాయకులు వి.కృష్ణారావు పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ల దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, అచ్యుతరావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (సిఐటియు) సంయుక్త కార్యదర్శి డి.స్రవంత్ తదితరులు మద్దతు తెలిపారు.

ప్రసూతి ఆసుపత్రిలో వైద్యులు, నర్సుల నిరసన

ఓల్డ్ టౌన్‌లోని విక్టోరియా ఘోసాసుపత్రిలో వైద్యులు, నర్సులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ నాయకులు ఎం.చిన్నారి, ఎ.సులోచన, జి.జయలక్ష్మి, ఆర్.రాంబాబు, కె.సంతోష్, జె. కుమార్ తదితరులు పాల్గొన్నారు. మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ వద్ద వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు.

మహిళా, ప్రజా సంఘాల ఆధ్వర్యాన..

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహిళా సంఘాలు నిరసన తెలిపాయి. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి, పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఎ.విమల, హెచ్ఎన్ఆర్ఎఫ్ శరత్, ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, మహిళా నాయకురాలు రోహిణి పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : మద్దిలపాలెంలో ఉన్న డాక్టర్ వివిఎస్.కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎదుట పిడిఎస్ఒ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి మాట్లాడారు. దేశంలో మహిళలందరికీ రక్షణ కల్పించే విధంగా జాతీయ రక్షణ చట్టం తెచ్చి తక్షణమే అమలు చేయాలని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. బీచ్ రోడ్డులో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట మండలం తురకలపూడి పిహెచ్‌సి ఎదుట...

చోడవరంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న వైద్యులు

మహిళా సంఘాల ఆధ్వర్యాన ...

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, లంచగొండితనాన్ని విడనాడేల చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, ప్రజా రాజకీయ వేదిక, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయం ప్రసూతి వార్డులో డెలివరీ చేయించుకునేందుకు వచ్చిన మహిళల దగ్గర నుండి పదివేల రూపాయలను డిమాండ్ చేసి నిర్దాక్షిణ్యంగా వసూలు చేయడాన్ని అరికట్టాలని కోరారు. వారికి మందులు గాని మిగిలిన వైద్య పరికరాలను బయట నుండి కొనుక్కొని రావాలని పంపిస్తున్నారని తెలిపారు. దీనిపై సూపరింటెండెంట్ శ్రీనివాసరావు స్పందిస్తూ దీనిపై ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నామని, ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన సూచనలు సలహాలు చేస్తే వాటిని కచ్చితంగా పాటిస్తామని తెలిపారు. అనంతరం వార్డుల్లో పర్యటించి అక్కడ వైద్య అవసరాలు నిమిత్తం వచ్చినటువంటి వారిని ఎవరికి ఎటువంటి డబ్బులు చెల్లించవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, సిపిఐ నాయకులు రాజాన దొరబాబు యెన్నేటి నారాయణ భద్రం, కోరుబిల్లి శంకర్రావు, సిపిఎం నాయకులు తెలయ్య బాబు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ప్రతినిధి శేఖర్ మంత్రుల సాయి వెంకట లక్ష్మణ్, విభిన్న ప్రతిభావంతుని సంక్షేమ సంఘం పాత్రుపల్లి వీరు యాదవ్, కాండ్రేగుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

కేన్సర్ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-దేవరపల్లి

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చైతన్య గొప్ప చారిటబుల్ ట్రస్ట్ రూ.50వేలు ఆర్థిక సాయం అందించింది. స్థానిక దుక్క గోవింద లక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న చైతన్య గొప్ప ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎల్లేటి కరుణాకర్ రావు (నాయుడు) వైద్య ఖర్చులు నిమిత్తం తన అల్లుడు కుమార్తె ప్రేమ్ గణేష్ శారద దంపతులు సమకూర్చిన రూ.50 వేలు బ్యాంకు ఎకౌంటు ద్వారా గోవింద లక్ష్మి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కరుణకర్‌రావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా 2009 నుంచి విద్యార్థులకు, అనారోగ్యాలతో బాధపడుతున్న ఎంతోమంది పేదలకు వైద్య ఖర్చులకోసం లక్షల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి రవికుమార్, గొర్ల దేవుళ్ళు, కొరుపోలు చంద్రావు, గంగవంశపు సత్తిరాజు, గవిరెడ్డి దుక్క సత్తిబాబు మాస్టారు, బాబ్జి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

ప్రజాశక్తి- అనకాపల్లి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి, సమ ప్రాధాన్యతను ఇస్తూ, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పారదర్శక పాలనతో ముందుకు వెళుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఓటమి చెందిన వైసిపి విచ్చిన్న మార్గంగా, విధ్వంస మార్గంగా, ప్రభుత్వం ఇమేజ్‌ని దెబ్బతీస్తూ, పెట్టుబడులు రాకుండా అడ్డంకులు సృష్టిస్తుందని మండిపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని అరాచక పాలన ఆర్థిక విధ్వంసాన్ని, అవినీతి పాలన అంతం అందించాలని ఓటర్లు కసితో వైసీపీని ఓడించినప్పటికీ జగన్ రెడ్డిలో మార్పు రాలేదన్నారు. తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని అహంకారంతో ఉన్నారని, వాస్తవానికి సంక్షేమ లబ్ధిదారులను బెదిరించడం వల్ల, వైసిపి రాకపోతే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని భయంతో ఓట్లు వేశారని, ఓటమిపై వైసిపి ఈనాటికి సమీక్ష చేసుకోకపోవడం, జగన్ రెడ్డిలో ఉన్న పెత్తందారీ తనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని అసకపల్లి గ్రామానికి చెందిన మాజీ గ్రామ వాలంటీర్, నిరుపేద కుటుంబానికి చెందిన దళిత యువకుడు ఈతలపాక కోటేశ్వరరావు అలియాస్ చంటి (25) కడుపు నొప్పి భరించలేక ఆకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నేత గండి రవి కుమార్ మృతుడు ఇంటికి శనివారం వెళ్లి వారి తల్లి తండ్రులను కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసిపి చంటి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చి తక్షణ సహాయంగా రూ.5000 తన సొంత నిధులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసియస్ ఛైర్మన్ కాపుశెట్టి శేషుబాబు, వైసిపి మండల అధ్యక్షులు కర్రి బాబు, సబ్బవరం సర్పంచ్ దెడ్డం ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దువ్వు దుర్గాలు, మొగలిపురం ఉప సర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.



కోటేశ్వరరావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

జిల్లా టూరిజం శాఖ అధికారిని కలిసిన ఇంద్రగంటి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా టూరిజం శాఖ అధికారి ఎస్‌విఎస్.సుబ్బలక్ష్మిని ఆమె కార్యాలయంలో శనివారం జిల్లా టూరిజం శాఖ కౌన్సిల్ సభ్యులు, సంగీత దర్శకులు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ తనని గుర్తించి జిల్లా టూరిజం కౌన్సిల్ సభ్యునిగా అవకాశం కల్పించినందుకు ఆనందంగా ఉందని, జిల్లా టూరిజం అభివృద్ధికి తన శాయశక్తులా సహకరిస్తానని తెలిపారు. జిల్లా టూరిజం అధికారి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ త్వరలోనే కౌన్సిల్ సభ్యులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.



సుబ్బలక్ష్మికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఇంద్రగంటి

సెప్టెంబర్ 15 నాటికి ఈ-పంట నమోదు పూర్తి

ప్రజాశక్తి -అనకాపల్లి : జిల్లాలో వచ్చేనెల 15వ తేదీ నాటికి ఈ పంట నమోదు పూర్తి కావాలని జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులు పండించే ప్రతి ఎకరాకు ఈ పంట నమోదు చేయాలని ఆదేశించిందన్నారు. తద్వారా రైతులు పంటల బీమా, ధాన్యం సేకరణ, పంట నష్టపరిహారం, వడ్డీ లేని రుణాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. వాస్తవంగా ఎవరు పంట పండిస్తే వారి వివరాలనే నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాస్తవ రైతులకు 11 నెలల కాలపరిమితితో సీసీఆర్సీ కార్డులు ద్వారానే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించి తక్షణమే ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు 20 వరకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-కె.కోటపాడు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు స్థానిక ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఇసీ గ్రూపుల్లో చేరేందుకు ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

19 నుంచి రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : శ్రీరాఘవేంద్ర స్వాముల వారి 353 ఆరాధన మహోత్సవాలు స్థానిక రాఘవేంద్ర స్వామి బృందావన సమితి, మల్లిమణుగుల వారి వీధి అనకాపల్లి యోగా సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో పూర్వారాధన, మధ్య ఆరాధన తోపాటు గోపూజ, ధ్వజారోహణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బిఐఎస్ మార్క్ హెల్మెట్లు మాత్రమే వినియోగించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ద్విచక్ర వాహనాలను వినియోగించే వాహనదారులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) కలిగిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని జిల్లా ట్రాన్స్‌ఫోర్టు అధికారి జి.మనోహార్ తెలిపారు. బిఐఎస్ మార్కు కలిగిన హెల్మెట్లు చట్టబద్ధమైనవి, సురక్షితమైనవిగా వాహనదారులు పరిగణించాలని ఆయన కోరారు. బిఐఎస్ స్టాండర్డ్స్ లేని హెల్మెట్లను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. హెల్మెట్లు ధరించకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు, జరిమానాలను విధిస్తామని పేర్కొన్నారు. వాహనదారులలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు బిఐఎస్ స్టాండర్డ్ కలిగిన హెల్మెట్లు మాత్రమే వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డిటిఓ మనోహార్

మొక్కలు నాటిన జర్నలిస్టులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జర్నలిస్టులు శనివారం మొక్కలు నాటారు. ఇందులో పాల్గొన్న ఎంపిడిఒ పట్నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్డి ప్రసాద్ మండల ఇంజనీర్ బాలాజీ అప్పారావు, జర్నలిస్టులు నేమాల సతీష్, బాలగంగాధర్, వెంకటరావు, సత్యనారాయణ, దాడి నరసింగరావు, వి పరమేష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : స్థానిక కెజిబివి ఆవరణలో శనివారం స్థానిక విలేకరులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ సామోజు ఉమాదేవి, విలేకరులు ఎన్ నరేష్, ధర్మిరెడ్డి అప్పలనాయుడు, బెజవాడ శ్రీనివాసరావు, గెంజి రామకృష్ణ, కొరెడ్డి నాయుడు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద సామాజిక వన విభాగం సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సూర్యనారాయణ, టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు, సోషల్ ఫారెస్ట్ రేంజర్ సుబ్బారావు, సెక్షన్ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు మొక్కలు నాటారు.

ఆహార పొట్లాలు పంపిణీ

చోడవరం : చోడవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పేదలకు ఆహార పొట్లాలను అందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు డివిఎం నాయుడు, ఎ జగదీష్, ఓరిగంటి రాంబాబు, వేపాడ జోజి, కె.శ్రీనివాసరావు, ప్రగడ శ్రీనివాసరావు, నవ కుమార్, బత్తుల రామకృష్ణ పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

కొత్తకోట : ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రం రావికమతంలో నిర్వహించారు. వృద్ధులు, వికలాంగులకు ఎంపీడీఓ బానోజీరావు, ఆర్ఐ సతీష్, సర్వేయర్ సత్యనారాయణ చేతుల మీదుగా బియ్యం, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు.

నాతవరం : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ చేశారు.

మాడుగుల : మాడుగులలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు రొబ్బా శ్రీను, కార్యవర్గ సభ్యులు ఏలూరు సురేష్ ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లను వాసవి క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనాథ శ్రీనివాసరావు చేతులు పంపిణీ చేశారు.

నక్కపల్లి : నక్కపల్లిలో శనివారం పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐ విజయ్ కుమార్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ , రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ,వైసిపి నేత వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కె.కోటపాడులో మొక్కలు నాటుతున్న జర్నలిస్టులు

జిల్లాలో 1,416 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు

కోటవురట్లలో నియామక పత్రాన్ని ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాల మేరకు జిల్లాలో 1416 పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎన్నికలు జరిగినట్టు పేర్కొన్నారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 1464 ఉన్నాయని, వాటిలో 34 సమస్యాత్మక పాఠశాలల్లో వివిధ కారణాల వల్ల ఎన్నికలు నిర్వహించలేదని తెలిపారు. జిల్లాలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు.

అనకాపల్లి : మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో పలు గ్రామాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. తుమ్మపాల జెడ్పి హైస్కూల్, అండ్ ఎంపిపి పాఠశాలలకు చైర్మన్, వైస్ చైర్మన్లు, మెంబర్లు కూటమి బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. మామిడిపాలెం జెడ్పి పాఠశాల కమిటీ చైర్మన్గా మాకవరపు పరమేశ్వరి, వైస్ చైర్మన్ గా కోరుకొండ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు హెచ్ఎం హెచ్బి శ్రీధర్ తెలిపారు. ఎన్నికల అధికారిగా గొంది చినబ్బాయ్ వ్యవహరించారు.

యలమంచిలి : మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల కింద 51 పాఠశాలలు ఉండగా, అందులో 42 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికల్లో ఏకగ్రీవంగా జరిగాయని, 9 పాఠశాలకు మాత్రమే ఎన్నికలు జరిగాయని ఎంఇఒ తెలిపారు. స్థానిక తులసీనగర్ బాలికల హైస్కూలు చైర్పర్సన్గా ఆడారి కమల, జంపపాలెం హైస్కూలు కమిటీ చైర్మన్గా శిలపరశెట్టి వీరవెంకట కనకారావు, సోమలింగపాలెం స్కూల్ చైర్మన్గా పొలమరశెట్టి విశ్వేశ్వరరావు, పేట బయ్యవరం యుపి స్కూలు చైర్పర్సన్గా సేనాపతి రాజేశ్వరి ఎన్నికయ్యారు.

కశింకోట : మండలంలోని బయ్యవరం హైస్కూల్ చైర్మన్గా అరిపాక వీరబ్రహ్మం, తాళ్ళపాలెం హైస్కూల్ చైర్మన్గా కరణం శ్రీను, అచ్చర్ల పాఠశాల చైర్మన్గా గుడబండ అరుణ కుమారి, చింతలపాలెం పాఠశాల చైర్మన్గా బోజా తాతాజీ, వై.తుని పాఠశాల చైర్మన్గా పీలా దేవికుమారి, ఎన్నికయ్యారు.

పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం జెడ్పి ఉన్నత పాఠశాలల కమిటీ చైర్మన్గా వాసుపల్లి నరేంద్ర, దిబ్బపాలెం ఎంపిపి పాఠశాల చైర్మన్గా చింతకాయల దేముడు, ముత్యాలమ్మపాలెం ఎంపిపి పాఠశాల చైర్మన్గా చింతకాయల చిన్నారి, జాలారిపేట ఎంపిపి పాఠశాల చైర్మన్గా మడ్డు పోల్లమ్మ, వాడచీపురపల్లి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల చైర్మన్గా అర్జిల్లి కృష్ణ ఎన్నికయ్యారు.

సబ్బవరం : మండలంలోని నారుపాడు పంచాయతీ బలిజపాలెం యంపిపి స్కూల్ కమిటీ చైర్మన్గా బక్క శ్రీనివాస్, గోటివాడ యంపిపి స్కూల్ చెర్మన్గా గొల్ల నూకరాజు, ఇరువాడ యంపిపి స్కూల్ చైర్మన్గా బలిరెడ్డి సురేష్, బంగారమ్మపాలెం యంపిపి స్కూల్ చైర్మన్గా దొడ్డి రమేష్, చినయాతపాలెం ఎంపిపి పాఠశాల చైర్మన్గా పీలా వరలక్ష్మి, ఎన్నికయ్యారు. మండలంలోని 54 పాఠశాలలు ఉండగా అందులో 51 పాఠశాలలో ఎన్నికలు జరినట్లు ఎంఇఒ తెలిపారు.

వడ్డాది : బుచ్చయ్య పేట మండలం వడ్డాది కొత్తూరు స్కూల్ చైర్మన్గా చింతల నాయుడు, వడ్డాది మెయిన్ స్కూల్ చైర్మన్గా తురాయి మనోహర్, ఎస్సీ కాలనీ పాఠశాలలో వంగలి అప్పారావు, బంగారుమెట్టలో బిళ్ళపాటి విజయ కుమార్, ఎల్బిపి అగ్రహారంలో బోయన కొండబాబు ఎన్నికయ్యారు.

కె.కోటపాడు : మండలంలోని 52 ప్రభుత్వ పాఠశాలల్లో కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 38 పాఠశాలల్లో ఏకగ్రీవంగా కాగా, 14 పాఠశాలలో ఎన్నికలు నిర్వహించారు. కే కోటపాడు జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్గా పల్ల ముసలి నాయుడు, చౌడువాడ జెడ్పి హైస్కూల్ అధ్యక్షునిగా పాతరపల్లి పరదేశమ్మ ఎన్నికయ్యారు.

దేవరాపల్లి : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. తెనుగుపూడి గురుకుల పాఠశాల కమిటీ ఎన్నిక మెజార్టీ సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. దాదాపు అన్ని పాఠశాలల్లో కూటమి శ్రేణులు ప్రతిపాదించిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు.

మునగపాక : మండలంలో స్థానిక జడ్పీ స్కూల్ చైర్మన్గా ఆడారి సూర్యచంద్ర రామారావు, వైస్ చైర్మన్గా బొడ్డేడ గిరిజ మోహన్ ఎన్నియ్యారు. మునగపాక, పాటిపల్లి, నాగులపల్లి, గణపర్తి, తిమ్మరాజుపేట, తోటాడ, వాడ్రాపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికరలు జరిగినట్లు ఎంఇఒలు డి వేణుగోపాల్, బి శివ నాయుడులు తెలిపారు.

అచ్చుతాపురం : స్థానిక జెడ్పి స్కూల్ చైర్మన్గా చట్టి తాతారావు, ఎం జగన్నాధపురం హైస్కూల్ చైర్మన్గా ఉగ్గిన వీర కాత్యాయని, చౌడపల్లి పాఠశాల చైర్మన్గా అనసూరి లక్ష్మి, తిమ్మరాజుపేట చైర్మన్గా ఆలేటి కనక లక్ష్మి, వెదురువాడ చైర్మన్గా చీర తాతారావు, మల్లవరం చైర్మన్గా లక్ష్మీ అన్నపూర్ణ ఎన్నికయ్యారు.

ప్రశాంతంగా పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు

కొత్తకోట:రావికమతం మండలంలో శనివారం నిర్వహించిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) సిహెచ్ తలుపులు తెలిపారు. స్థానిక విలేకరులకు ఆయన తెలిపిన వివరాలు...మండలంలో సుమారు 71 పాఠశాలలు ఉండగా అందులో 51 మండల ప్రాథమిక పాఠశాలలు, 9 మండల ప్రాథమికోన్నత పాఠశాలలు కాగా మరో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిలో 39 పాఠశాలల ఎన్నికలు ఏకగ్రీవం కాగా మరో 26 పాఠశాలలకు ఎన్నికలు జరిగాయని చెప్పారు. ఆరు పాఠశాల ఎన్నికలు పెండింగ్లో ఉన్నట్టు పేర్కొన్నారు. విద్యా కమిటీ ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులకు ఎంఈఓ తలుపులు కృతజ్ఞతలు తెలిపారు...

నక్కపల్లి:మండలంలోని ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ కే.నరేష్ తెలిపారు. మండలంలోని 73 పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించగా, వాటిలో మూడు పాఠశాలల్లో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు. గొడిచెర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ స్కూల్, రాజయ్య పేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయని, మిగిలిన 70 పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.మూడు పాఠశాలల్లోనూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి ఎన్నికల తేదీని వెల్లడిస్తామన్నారు.

చీడికాడ :చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బొడ్డు దుర్గ, ఆదర్శ పాఠశాలలో నారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బి సింగవరం ఎంపీపీ పాఠశాల చైర్మన్ గా లీలా (వైసిపి), ఎల్బీ పట్నం ఎంపీపీ పాఠశాల చైర్మన్ గా డోకల దేవి, తంగుడుబిల్లిలో ఆర్మీ నాయుడు, విబి పేటలో సబ్బవరపు ఎరుకు నాయుడు, చీడిపల్లిలో బోను మంగు నాయుడు, జి కొత్తపల్లిలో సబ్బవరపు జగ్గీ, ఖండివరంలో శ్రీనాథు రఘు, అప్పలరాజుపురంలో రాళ్లపల్లి ఎర్రి నాయుడు, అప్పలరాజుపురం ఎంపీపీ పాఠశాల చైర్మన్ గా భూపతి రత్నకుమారి, వింటిపాలెంలో సిరసపల్లి శేషు, వైస్ చైర్మన్గా జాజిమొగ్గల శంకర్, దిబ్బపాలెంలో జొన్న చిరంజీవి, గౌరీపట్నంలో హేమమాలిని ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు తెలిపారు. స్థానిక ఎస్సై నారాయణరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మునగపాకలో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

కోటవురట్ల:మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నాలుగు చోట్ల మినహా ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 51 వివిధ పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. మండలంలో 35 ఎంపీపీ, 10 అప్పర్ ప్రైమరీ, 4 జిల్లా పరిషత్, 1 ప్రభుత్వ పాఠశాల, 1 కేజీబీవీ సహా 51 పాఠశాలలకు గాను 47 పాఠశాలలకు ఎన్నికలు పూర్తయ్యాయి. అన్నవరం, కైలాసపట్నం, రాజగోపాలపురం, చిన్న బొడ్డేపల్లి, గ్రామాలలో ఎన్నికలు నిలిచిపోయాయి. అన్నవరం, కైలాసపట్నం గ్రామాలకు కోరం సక్రమంగా లేక పోవడం, రాజగోపాలపురం పాఠశాలకు ఎంపికైన అభ్యర్థులకు ఐడి కార్డు లేకపోవడం, చిన్న బొడ్డేపల్లి పాఠశాలకు సభ్యులు ఎంపిక అయినప్పటికీ చైర్మన్,వైస్ చైర్మన్ కోసం పోటీ పడడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. కాగా మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో 3159 మంది విద్యార్థులు పాఠశాలలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

అనకాపల్లిడెస్క్:ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గా అర్జిల్లి యర్రయ్య, వైస్ చైర్మన్ గా చోడిపల్లి అపర్ణ ఎన్నికయ్యారు. గోకులపాడు స్కూలు కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది.

రోలుగుంట: మండలంలో రెండు పాఠశాలలకు మాత్రం కోరం సరిపోక పోవడంతో నిలిపివేయడం జరిగిందని మండల విద్యాశాఖాధికారులు పి.జాన్ప్రసాద్, పి.జగ్గారావులు తెలిపారు. మండలంలో 43 ఎంపిపి పాఠశాలలు, రెండు యూపి, ఎనిమిది జిల్లా పరిషత్, 1 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిలో కొంతలం జిల్లా పరిషత్ ఎంపిపి పాఠశాలకు కోరం లేక నిలిపివేయడం జరిగిందన్నారు.

ఓటు రూ.1000?

బుచ్చయ్యపేట : మండలంలోని స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల చైర్మన్గా పల్లి అప్పారావు, పెదమదీనా హైస్కూల్ చైర్మన్గా చొప్ప అనూష, గున్నేపూడి చైర్మన్గా మడక సత్తిబాబు, రాజాం హైస్కూల్ చైర్మన్గా కంఠంరెడ్డి సత్యారావు, తురకలపూడి హైస్కూల్ చైర్మన్గా బాధి తాతాజీ ఎన్నికయ్యారు. సీతయ్యపేట హైస్కూల్ ఎన్నికు వాయిదా పడింది. మండలంలోని కెపి అగ్రహారం యూపీ స్కూల్ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలను తలపించాయి. పాఠశాలలో 76 మంది విద్యార్థులు ఉండగా ఇక్కడ కూటమి, వైసిపి బలపర్చిన అభ్యర్థులు పోటీ పడగా, ఒక్కో ఓటుకు రూ.1000 చొప్పున పంపిణీ చేసినట్లు సమాచారం. చివరికి నాలుగు ఓట్లు తేడాతో వైసిపి అభ్యర్థి పినిశెట్టి మాణిక్యం గెలుపొందారు.

పాఠశాలలో విద్యార్థులతో పనులు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో ప్రభుత్వం పాఠశాల వద్ద శనివారం నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికల్లో విద్యార్థులతో పనులు చేయించారు. మేడపై ఉన్న కుర్చీలను క్రిందకి మోయించారు. దీంతో. విద్యార్థుల తల్లిదండ్రులు సహా పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఒకపక్క విద్యా కమిటీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలోనే ఇటువంటి పనులు చేయించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

కుర్చీలు మోస్తున్న విద్యార్థులు

వేడుకుంటూ నిరసన చేపడుతున్న గిరిజనులు

ఉపాధ్యాయున్ని నియమించరూ..

-గిరిజనుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట: తమకు ఒక టీచర్ను నియమించాలని రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండశిఖర గ్రామాలైన నీళ్లబంద, పిత్రిగెడ్డ గ్రామస్థులు శనివారం చేతులు జోడించి కలెక్టర్ను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే.గోవిందరావు మాట్లాడుతూ, ఈ గ్రామాల్లో కొందు గిరిజనులు 15 కుటుంబాలు ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల మధ్యలో 12 మంది పిల్లలు ఉన్నారన్నారు. ఈ గ్రామం నుండి ఆర్ల స్కూల్ కి వెళ్ళాలంటే 10 పది కిలోమీటర్ల దూరంలో నీళ్ల బంద్ గ్రామం ఉందని, రాను పోను 20 కిలోమీటర్ల నడవాల్సి వస్తుందన్నారు. దీనిపై గతంలో ఆందోళన చేయడంతో గత సంవత్సరం ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేసి ఒక టీచింగ్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సంవత్సరం రెండు నెలలు అవుతున్నా ప్రత్యేక స్కూల్ కోసం ప్రతిపాదన పంపామని చెబుతున్నా అమలు కాలేదన్నారు. నేటికి కూడా స్కూల్ బ్యాగ్లు, బట్టలు ఇవ్వలేదన్నారు. రోలుగుంట మండలం పిత్రిగడ్డ, గొలుగొండ మండలం బుడ్డడపాడు, కోటవురట్ల మండలం అణుకు గ్రామాల్లో గతంలో ప్రత్యామ్నాయ స్కూల్ ఏర్పాటు చేశారని, నేటి వరకు రెన్యువల్ చేయలేదన్నారు. తక్షణమే కొత్త స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు.

హెచ్ఎంను ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు, నాయకులు

అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఎన్నిక నిలుపుదల సరికాదు: సిపిఎం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు నిలుపుదల చేయడం సరైన పద్ధతి కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు మహేష్ బాబు విమర్శించారు. ఎస్ఎంసి ఎన్నికలకు సంబంధించి సిపిఎం, వైసిపి, జనసేన బలపరిచిన విద్యార్థుల తల్లిదండ్రులు పోటీలో నిలవడంతో అధికార పార్టీ నాయకులు ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి ఎన్నికలను నిలుపుదల చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం, వైయస్సార్ సిపి, జనసేన మద్దతుతో పోటీ చేస్తున్న కోడా కాశీరావు చైర్మన్గా విజయం సాధించే అవకాశం ఉందని ముందుగా గ్రహించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తీసుకొచ్చి ఫోన్లు చేయించి మధ్యాహ్నం రెండు గంటల వరకు కాలయాపన చేయించి ఎన్నికలు జరుపకుండా తాత్సారం చేశారని తెలిపారు. కోరం లేదని, సమయం అయిపోయిందని ప్రధానోపాధ్యాయులు మూడు గంటలకు ఎన్నికలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీంతో, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు ప్రధానోపాధ్యాయుల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడిలకు లొంగి ప్రధానోపా ధ్యాయులు ఎన్నికలు నిలుపుదల చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం మహేష్ బాబు, సిహెచ్ సోమేష్, బి.నూకరాజు, ఎం దేముడు, పి.కాశీరావు, సిహెచ్. తాతాజీ, బి.తాతీలు, బి.రమణ, .అప్పలరాజు, పి.కాశీ, కె.రాజారావు, డి.నానాజీ, అంజి, అప్పలరాజు పాల్గొన్నారు.

తనిఖీలు చేపడుతున్న బృందం సభ్యులు

పిహెచ్‌సిని తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్సు బృందం

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ ఆరోగ్య కేంద్రంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు శనివారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు డాక్టర్ లూసీ, డిపీవో జగదీష్, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ నాగవేణి బృందంగా పాల్గొన్నారు. ఈ వైద్యారోగ్య కేంద్రంలో జరిగే వైద్య ఆరోగ్య సేవలు, గర్భిణీలకు ,బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు ఎం సిహెచ్ కార్డులు, ఆన్‌లైన్ విధానం కిషోర్ బాలికలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. గర్భిణీలకు రక్త పరీక్షలు, కిశోర బాలికలకు హెచ్ఐవి పరీక్షలు చేయించడంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్ కుమార్, సిహెచ్ఓ ప్రసాద్, హెచ్‌సి సత్యవతి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆటో కార్మికుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: ద్వారకా బస్ స్టేషన్ ఆటో స్టాండ్ కార్మికుడు జల్లి దేవుడు ఇటీవల మరణించారు. విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలోని ఆయన కుటుంబానికి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ నుండి వారి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం ను శనివారం యూనియన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ఆటో రంగంలో ఉంటున్నటువంటి జల్లు దేవుడు అందరితో ఐక్యంగా ఉంటూ జీవనం సాగించారన్నారు. మంచితనానికి మారుపేరైనటువంటి దేవుడు కుటుంబానికి స్టాండ్ అధ్యక్ష ,కార్యదర్శులు ఉలవల బాబ్జి,కార్యదర్శి కె. సత్యనారాయణ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు స్టాండ్ నాయకులు వెంకన్న, రాము, ఈశ్వరరావు, కామేశ్వరరావు, వాసు అన్నమయ్య, చిన్న రెడ్డి, పాల్గొన్నారు.

నగదును ఇస్తున్న ఆటో రిక్షా కార్మిక సంఘం నాయకులు

19న తాండవ నీరు విడుదల

ప్రజాశక్తి -నాతవరం: ఈనెల 19న సోమవారం తాండవ జలాశయం నీటిని విడుదల చేస్తామని డిఈ అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. తాండవ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 380 అడుగులు కాగా ప్రస్తుతం 376.2 అడుగులు నీరు ఉందని చెప్పారు. సోమవారం ఉదయం 8:45 నిమిషములకు పంట పొలాలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. , జలాశయ పరిధిలోని చివరి ఆయుకట్టు వరకు నీటిని సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఇ కోరారు.

కెజిహెచ్‌లో అత్యవసర సేవలకు ప్రత్యేక చర్యలు

- సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల సమ్మె జరుగుతున్న నేపథ్యంలో విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి లో ఓపి, ఇన్ పేషెంట్ అత్యవసర సేవలు నిలిచి పోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయటం జరిగిందని, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద మీడియాకు తెలిపారు. జూనియర్ డాక్టర్లు పనిని బహిష్కరించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురైనప్పటికీ,కింగ్ జార్జి ఆసుపత్రి లో శనివారం 1451 మందికి కొత్త ఓపి రోగులు, 384 పాత ఓపి రోగులు, 85 ఐపి రోగులు, 52 కాజువల్టీ రోగులు, ఎమర్జెన్సీ రోగులు చికిత్స పొందారని తెలిపారు.3 ఎలక్టివ్ సర్జరీ లు,2 ఎమర్జన్సీ సర్జరీ లు ఈ రోజు తమ హాస్పిటల్ నందు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నమోదు కాపడ్డాయని తెలిపారు.అత్యవసర సేవల కోసం సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు ఎక్కడ ఉన్నా, క్యాజువాలిటీకు, ఎమర్జన్సీ సర్వీసుల్లో రోగులకు ఎటువంటి అంతరాయం లేని వైద్య చికిత్స కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓపి లకు, ప్రీ, పారా క్లినికల్ ఫేకల్టి, సీనియర్ రెసిడెంట్లు, సర్వీసు పోస్టు గ్రాడ్యుయేట్స్ వైద్యులను నియమించడం ద్వారా రోగుల చికిత్స కు ఎటువంటి ఆటంకం కల్గించకుండా చూసినట్టు తెలిపారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని జోగంపేట పంచాయతీలో సర్పంచ్ జువ్వల లక్ష్మి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను శనివారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా కాలువల్లో పేరుకు పోయిన పూడికను తీయించారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జువ్వల దేముడు తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మి